

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 12 | ఆగస్టు | 2023 | పేజీలు : 6


## విద్యకు కేరాఫ్ అడ్రస్ ప్రభుత్వ పాఠశాలలుః మంత్రి



**సూర్యాపేట ఆగస్టు 11 మనం ప్రతనిధిః**
తెలంగాణ రాష్ట్రంలో విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా ప్రభుత్వ పాఠశాలలు మారాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యలయంలో ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా వస్తువుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గోని మాట్లాడుతూ..... జిల్లా వ్యాప్తంగా 155 సర్కార్ పాఠశాలలకు క్రీడా వస్తువులతోకూడిన కిట్లను మంత్రి స్వయంగా అందజేశారు. ప్రస్తుత సమాజంలో చిన్నారులకు కావాల్సిన అసలైన విద్య క్రీడలతోనే లభిస్తుందని చిన్న వయసునుండే క్రీడా స్ఫూర్తిని పెంచడమే లక్ష్యంగా పని చేయాలని... 4లో...

## స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**




**భువనగిరి, ఆగస్టు 11(మనం న్యూస్):**
స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన అధికారులతో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సమీక్షిస్తూ అధికారులు సమన్వయంతో పనులు నిర్వహించాలని, అతిధులకు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం, వేదిక నిర్మాణం, ఫ్లవర్ డెకరేషన్, షామియానాలు, మైక్ సౌండ్, అభివృద్ధి సంక్షేమ పథకాల స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లా ప్రగతిపై ముఖ్య అతిథి ప్రసంగం పాఠానికి వివిధ శాఖల అధికారులు క్లుప్తంగా స్పష్టంగా నోట్స్ ఇవ్వాలని తెలిపారు. వేడుకలలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, దేశభక్తి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉద్యోగుల ప్రశంసా పత్రాలకు సంబంధించి ఎక్కువ సంఖ్య వున్న శాఖ మూడు, తక్కువ సంఖ్య ఉన్న శాఖ ఒకటి చొప్పున అవార్డులకు నామినీలు పంపాలని, స్వాతంత్ర్య దినోత్సవ రోజున అన్ని శాఖల అధికారులు తమ సిబ్బంది ఏ ఒక్కరూ కూడా గైరు హాజరు కాకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు సుందరంగా, ఘనంగా... 5లో...

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**వేములపల్లి**
**ఆగస్టు 11( మనం న్యూస్):**
వైద్య సేవల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డును పరిశీలించి ఆయన మాట్లాడారు. మహిళా ఆరోగ్య కేంద్రానికి వచ్చే మహిళలకు ఎంతమందికి పరీక్షలు నిర్వహించి ఎంతమందికి మందులు ఇస్తున్నారు తదితర వివరాలను వైద్యాధికారిణి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎక్కువమంది మహిళా ఆరోగ్య కేంద్రానికి వచ్చేలా చూడాలని, మహిళలకు అందించే 8 రకాల వైద్యపరీక్షలపై ఆరా తీసే రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించి సకలానికి విధులకు హాజరుకావాలని రోగులపట్ల ఎలాంటి అశ్రద్ధ కనపరచకుండా వారికి అన్ని విధాలగా సహకరిస్తూ వైద్య సేవలు అందించాలని సూచించారు.గర్భిణీలకు వారు తీసుకోవాల్సిన సంపూర్ణ పౌష్టికాహారంతో పాటు వైద్యుల సలహాలు తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ పుట్టల సునీత,డిఎంహెచ్ఓ అనిమల కొండలరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, ఎంపీ ఓ సంగీత,వైద్యాధికారిని సుచరిత, సి హెచ్ ఓ శ్రీనివాస స్వామి, సూపర్వైజర్లు అబ్దుల్లా, స్టాఫ్ నర్స్ శౌరీలు, ఎల్ టీ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ శోభ పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్రంలో కులవృత్తులు కనుమరుగయ్యాయి

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**



**కోదాడ, ఆగష్టు 11(మనం న్యూస్)ః** ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల పట్టింపులేని తనంతో కులవృత్తులు కనుమరుగయ్యాయని,స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు బీసీల్లోని కులవృత్తులను నమ్ముకొని బతుకుతున్న వారికి రూ.లక్ష ఆర్థికసాయం అందించాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నమని పేర్కొన్నారు.కోదాడ లోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో వెనుకబడిన కులాలు,కులవృత్తులకు రూ.లక్ష పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 294 మంది లబ్ధిదారులకు లక్ష చొప్పున రూ 2.94 కోట్ల చెక్కులు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా కూడా బీసీల కోసం ఇలాంటి పథకం లేదన్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించి వారు ఆర్థికంగా ఎదుగాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ చేయూతనందిస్తున్నారని తెలిపారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలో 300 మందికి లక్ష రూపాయాల చొప్పున సహాయం అందజేస్తామని అన్నారు.ఇప్పటికే గొల్ల,కురుమలు,మత్స్యకారులకు ఆర్థిక తోడ్పాటునందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలు,చేతివృత్తుల వారి అభ్యున్నతికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు.బీసీ కులాల్లోని నాయీబ్రాహ్మణులు,ం ~జక,సగర,కుమ్మరి, అవుసుల,కంసాలి,ఎ~ ద్రంగి,వడ్డెర,కమ్మరి, కంచరి,మేదర,కృష్ణ బలిజ పూస,మేర,ఆరె కటిక, ఎంబీసీ కులాలకు చెందినవారికి సర్కారు సాయమందించనున్నట్లు పేర్కొన్నారు.గత పాలకుల హయాంలో వెనుకబాటు తనానికి గురైన కులవృత్తులకు ప్రత్యేక రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జీవం పోస్తున్నారని కొనియాడారు. 9 మంది అక్కాచెల్లెళ్ల తోబుట్టువు గా ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కేసీఆర్ అన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంగా ఉంటేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందని నమ్మే నాయకుడు కేసీఆర్ అన్నారు. అందుకే దేశంలో ఎక్కడాలేని విధంగా కులవృత్తుల సంక్షేమానికి లక్షరూపాయలు అందించి ఆదుకున్న ఘనత సీఎం కేసీఆర్దేఆన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నలుగురు బీజేపీ సర్పంచులు బీఆర్ఎస్‌లో చేరిక

**ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**యాదగిరిగుట్ట,**
**ఆగష్టు 11 (మనం న్యూస్) ః**
అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన బిజెపి నలుగురు సర్పంచులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు 500 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట లోని ఎమ్మెల్యే నివాసంలో బిల్లా తండా కు చెందిన జ్యోతి భాస్కర్ నాయక్, దెయ్యాల బండ తండా సర్పంచ్ లలితా శ్రీను నాయక్ ముస్తాపురం సర్పంచ్ వంకరి లావణ్య నారాయణ, ధర్మారం సర్పంచ్ మాలోతు మాల్యా నాయక్ ఆలేరు నియోజకవర్గ విద్యార్థి నాయకుడు రేఖల రమేష్ యాదవ్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించినాక తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ధనవంతులను చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలోకి రావడం శుభ పరిణామం అని అన్నారు.నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ ఖాళీ అయిందని అన్నారు. ఈమధ్య కాంగ్రెస్ పార్టీలో నేనే ఎమ్మెల్యేను అని చెప్పుకుంటూ తిరుగుతున్న ఒక వ్యక్తి ఎంతోమంది భూములను కొల్లగొట్టి జనార్ధన ధ్యేయంగా పనిచేశారని ఆ వ్యక్తి ఈమధ్య అవాకులు చివాకులు పలుకుతున్నాడని ఆయన మాటలు ప్రజలు ఎవరూ పట్టించుకోరని అన్నారు. నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు కాబట్టి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతను గెలిపించడం జరిగిందని మరో మారు ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ పర్యాయం 50 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గొంగిడి సునీత గెలుస్తుందని అన్నారు. ా బిల్లా తండా వార్డు సభ్యులు గుగులో బుజ్జి నాయక్ భుక్యాబీక్యాయా నాయక్ బుక్య శ్రీరాములు నాయక్ . రుస్తాపురం సీనియర్ నాయకులు సుంకరి నారాయణ, మాడోతు శ్రీనివాస్ నాయక్, వాంకుడోత్ హచ్చు నాయక్ మోహన్ నాయక్, నాగరాజు నర్సిరెడ్డి, జిల్లా తండా యువ నాయకుడు జి భాస్కర్ నాయక్ మాలోతు విటల్ నాయక్ శ్రీనివాస్ నాయక్ తో పాటు బిజెపి సీనియర్ నాయకులు బిజెపి నాయకులు టిఆర్ఎస్ చేరారు.

# కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మించాలి

**–తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర శివ నాయక్**

**అడవిదేవులపల్లి, ఆగస్టు 10, (మనం న్యూస్ ):** వాణిజ్య, వ్యాపార సముదాయలతో సహా రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే సత్రశాల వద్ద ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల మధ్య ప్రవహిస్తున్న కృష్ణ నది పై బ్రిడ్జిని నిర్మించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర శివ నాయక్ అన్నారు.ఈసందర్భంగా శుక్రవారం మండల కేంద్రం లో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర శివ నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని నూతనంగా ఏర్పడ్డ అడవి దేవుల పల్లి మండలం అభివృద్ధి చెందాలంటే గ్రామ పరిధి శివారు సమీపంలో గల సత్రశాల వద్ద కృష్ణానది ప్రవహిస్తుందని నదిపై బ్రిడ్జి నిర్మించడం వల్ల మండల కేంద్రం వాణిజ్య వ్యాపారాల తో పాటు రెండు రాష్ట్రాల మధ్య ప్రజా సంబంధాలు ఏర్పడి మరింత అభివృద్ధి చెందడానికి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు.దీనితో మండల కేంద్రంలో రైతులు వాణిజ్య వ్యాపారులు ఇలా అన్ని రకాలుగా మౌలిక వసతులు వనకూరిఆర్థికంగా బలపడతారని అన్నారు. బ్రిడ్జి నిర్మిౌంచాలని మండల ప్రజలు ప్రస్తుత ప్రభుత్వప్రజా ప్రతినిధుల దృష్టికి అనేక సార్లు తీసుకువెళ్లినా సమస్య తీరలేదని అన్నారు.కావున రానున్న ప్రభుత్వంలోఐనా బ్రిడ్జి నిర్మాణానికి ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారని తెలిపారు. కృష్ణా నదిపై వంతెన లేక తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర రాష్ట్రాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని . రెండు రాష్ట్రాలు పక్కపక్కనే ఉన్న ఏ ప్రభుత్వం కూడా ఇప్పటివరకు వంతెన నిర్మించడానికి పూనుకోలేదని ఆవేదన వ్యక్తం చేసినారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కృష్ణా నదిపై టేయిల్ పాండ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి దీనిపై రోడ్డు మార్గం కోసం బ్రిడ్జిని నిర్మించినారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ ప్రాజెక్టుపై రెండు రాష్ట్రాలు సమాన హక్కులను కలిగి ఉన్నాయి ప్రస్తుతం ఈ ప్రాజెక్టుపై నిర్మించిన రోడ్డు మార్గం గుండా ద్విచక్ర వాహనాలు ఆటోలకు మినీ వాహనాలకు ప్రవేశం కల్పించినారు. బస్సులకు లారీలకు భారీ వాహనాలకు ప్రవేశం కల్పించలేదని అన్నారు . కృష్ణా నదిపై వంతెన ఏర్పాటు చేస్తే బస్సు సౌకర్యంతో పాటు ఇతర వాహనాల రాకపోకలు కొనసాగుతుండడం వలన తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు వాణిజ్య సంబంధాలు మెరుగుపడటంతో పాటు అడవిదేవులపల్లి మండల సమీపాన ఉన్న సత్రశాల వద్ద కొలువై ఉన్న బౌద్ధమగుళ్ల తో పాటు కృష్ణా నదిపై అవతలఆంధ్ర ప్రాంతాలలో ఉన్న పుణ్యక్షేత్రాలు దైవప్రతంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు .దీంతో పాటు ఈ మార్గంగుండా హైదరాబాద్, నల్లగొండ, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి నుండి మాచర్ల, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు రవాణా మార్గం చాలా దగ్గర ఉండడంతో ప్రయాణ వ్యాయాసం తగ్గుతుందని తెలిపారు.కృష్ణా నదిపై వంతెన ఏర్పాటు చేస్తే వాణిజ్య సంబంధాలు,వ్యాపార సంబంధాలు తోపాటు ఆంధ్ర ప్రాంతాలతో పాటు మన ప్రాంతాల్లో ఉన్న అన్ని రంగాలు మెరుగు పడి అభివృద్ధి చెందుతుందని మండల కేంద్ర ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మండల కేంద్రానికి ఆంధ్ర ప్రాంతం దగ్గరగా ఉండటం తో మన ప్రాంత రైతాంగం విత్తనాల కోసం, ఎరువుల కోసం ఎక్కువ శాతం మంది ఆంధ్రాకు వెళ్లడం అక్కడ నుంచి కొనుగోలు చేసుకుని రావడం జరుగుతుండడంతో అన్నివేళలా రాకపోకలకు రోడ్డు సౌకర్యం ఉంటే బాగుంటుదని రైతులతో పాటు వ్యాపారస్తులు కోరుతున్నారని అన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజలకు ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాలకు ప్రజా సంబంధాలు ఎక్కువే ఉండడంతో సరిహద్దుల్లో అడవిదేవులపల్లి పరిసర ప్రాంత ప్రజలకు వ్యాపార సంబంధాలతో పాటు వివాహ సంబంధాలు చాలా మెరుగు ఉన్నాయని తెలిపారు .ఇక్కడ పరిసర ప్రాంతాలకు అవతల ఉన్న ఆంధ్ర ప్రాంతాల వారికి బంధుత్వాలు అధికంగా ఉండటం తో వీరు ఈ నదిపై ప్రయాణం సాగిస్తూ ఉంటారు కొత్త వంతెన నిర్మాణం చేపడితే బస్సు సౌకర్యాలు ఏర్పడడం వలన వాణిజ్య వ్యాపార రైతాంగ సంబంధాలు మరింత బలపడతాయని చాలామంది ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. సత్రశాల వద్ద కృష్ణా



నదిపై వంతెన నిర్మాణం చేపట్టడం ప్రజా అవసరం కావున నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలని గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయ నాయకులకు, అధికారులకు విన్నవించుకున్న ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు.వంతెన నిర్మాణంతోపాటు మండల కేంద్ర ప్రజలకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక లాభాలు చేకూరి తదితర ప్రాంతాలకు రోడ్డు మార్గం ద్వారా దగ్గరవుతుందని దీని ద్వారా వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతు విద్యా, వైద్య రంగాలు మరింత అభివృద్ధి బాటలో నడుస్తాయని మండల ప్రజల తరపున కోరుతున్నానని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కృష్ణా నదిపై వంతెన ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నామని తెలిపారు.

# గిరిజన సంప్రదాయానికి ప్రతీక తీజ్: బాలునాయక్

**చింతపల్లి ఆగస్టు 11(మనం న్యూస్):** గిరిజనుల సాంప్రదాయానికి తీజ్ పండుగ ప్రతీకని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం ధైర్యపురి తండాలో ౹మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తీజ్ వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తీజ్ పండుగ సంబురాలను రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాలు, తండాలలో, గూడలలో, గిరిజనులు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు.తమకు మంచి వరుడిని ప్రసాదించమని దేవుడిని వేడుకుంటూ పెళ్లీడుకు వచ్చిన యువతులు 9రోజుల పాటు నవధాన్యాలకు పూజలు చేయడం తీజ్ ప్రత్యేక అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్ కుమార్,డీసీసీ ఉపాధ్యక్షులు సంజీవ్ రెడ్డి,పీసీసీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, డీసీసీ కార్యదర్శి లెండల మోహన్ రావు,డీసీసీ అధికార ప్రతినిధి ముచ్చర్ల గిరి,వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్,మాజీ ఎంపీపీ



రవి నాయక్, సర్పంచ్ వాంకుడావత్ బాల్ సింగ్ నాయక్,మాజీ సర్పంచ్ శత్రు నాయక్,కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల బతుకుల జీవితాల్లో వెలుగు నింపిన నరేంద్ర మోడీ :కొప్పెర శ్యామల



**యాదగిరిగుట్ట,ఆగస్టు 11 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ నేషనల్ మహిళా మోర్చా ఆధ్వర్యంలో చేనేత కార్మికుల వారోత్సవాల లో భాగంగా భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట వద్ద నరేంద్ర మోడీ ప్రోద్బలంతో 2015లో నేషనల్ హ్యాండ్లూమ్ ఉండేలా ప్రకటించి ఆగస్టు నెల అంత ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమం నిర్వహించే విధంగా నరేంద్ర మోడీ కృషిచేసి ఈసారి పెద్ద ఎత్తున సంబరాలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా వారోత్సవాలు కింద తీసుకొని కార్మికులని కమ్మరి వడ్రంగి చేనేత కార్మికుల సన్మానం చేయాలని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కొప్పెర శ్యామల విచ్చేశారు ఈ కార్యక్రమం చేనేత కార్మికుల కష్టాన్ని గుర్తించి మోడీ ఆగస్టు 7న చేనేత దినోత్సవం గా ప్రకటించిన సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి జాగృతం చేసి ఆయన పాలనని ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని ఆమె అన్నారు. మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజమణి, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షురాలు బోడ యాదగిరిగుట్ట మండల అధ్యక్షురాలు మీసకలమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు వైజయంతి, గోనె సరూప సహాయ కార్యదర్శి జాలపు వనజా రెడ్డి సీనియర్ నాయకురాలు దొంత సుమిత్ర రచ్చ లక్ష్మీబాయి భారతమ్మ గుర్రం వసంత భాగ్యలక్ష్మి భజన మండలి భవాని తులసి బాయి రత్నమాల సత్యవాణి సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్ గారు. మార్గం సుధాకర్ బోడ సురేష్. గౌలికారు జవహర్లాల్ గాయత్రి భజన మండలి మన ప్రధానమంత్రి చేనేత వస్త్రాల సంబరాల సందర్భంగా చేనేత వృత్తి ఆధారపడిన అనిత రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సామల గారు సన్మానం చేసినారు.

# ఆచారి మృతి బాధాకరం

## మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు

**చింతపల్లి, ఆగస్టు 11(మనం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకుడు సుంకోజి ఆచారి మృతి బాధాకరమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు ఆచారి శుక్రవారం కన్నుమూశారు. సిపిఐ చింతపల్లి మండల సమితి ఆధ్వర్యంలో మృతదేహంపై ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదగిరిరావు మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆచారి తన తుది శ్వాస వరకు ఎర్రజెండ పక్షానే నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, నాయకులు మల్లం నరసింహ, కోడిదల వెంకటయ్య కుటుంబ సభ్యులు భీమా చారి ఏనమ్మ, బోజ్యా చారి, వెంకటాచారి, లక్ష్మాచారి, సాయికుమార్, శివ, సుజాత తదితరులు ఉన్నారు.



# 11వ వ్యవసాయ గణనను పకడ్బందీగా రూపొందించాలి

## – అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**భువనగిరి, ఆగస్టు 11 (మనం న్యూస్):**11 వ వ్యవసాయ గణనను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం నాడు కలెక్టరేటు మీటింగ్ హాలులో వ్యవసాయ శాఖ ఎడి, ఎఓ, ఎఇఓ, మండల ఎ.ఎస్.ఓ.లకు 11 వ వ్యవసాయ గణనపై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టరు మాట్లాడుతూ, 2021-22 వ్యవసాయ గణనకు సంబంధించి మూడు దశలలో గణన చేపట్టాలని తెలిపారు. మొదటి దశలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి కమతాల వారిగా సన్నకారు, చిన్నకారు, పాక్షిక మధ్యస్థ మధ్యస్థ భారీ రైతులు, వారి వయస్సు, విద్యార్హతలు, సామాజిక, కుటుంబ వివరాలు, భూమి వినియోగం, నీటిపారుదల వసతి వివరాలను సేకరించడం జరుగుతుందని, రెండవ దశలో మండలంలో 20 శాతం ఎంపిక చేసిన గ్రామాలలో కమతాలు, పంటల వివరాలు, నీటిపారుదల శాఖకు సంబంధించిన సమాచారం సేకరించాలని, మూడవ దశలో మండలంలో ఎంపిక చేసిన 7 శాతం గ్రామాలలో కమతాల ఇన్ పుట్, ఎరువులు, పురుగు మందుల వాడకం, పశు సంపద, వ్యవసాయ పరికరాల సమాచారం సేకరించాలని తెలిపారు. మీరు సేకరించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో చెక్ చేసుకొని మొబైల్ యాప్లో అప్ లోడ్ చేయాలని, మన దేశ జిడిపిలో వ్యవసాయమే 60 శాతానికి పైగా వుందని, దేశ పురోగతి ప్రణాళికలకు ఇలాంటి గణన చాలా ముఖ్యమని, 1958 లో మొదటి పంచ వర్ష ప్రణాళికలో వ్యవసాయ గణనకే మొదటి ప్రాముఖ్యత నిచ్చారని గుర్తు చేశారు. మీరు తీసుకునే ఈ గణన ప్రణాళికాబద్ధమైన ప్రగతికి చాలా అవసరమని, మీరు తీసుకునే డేటాను మొబైల్ యాప్లో సరిగా నింపాలని, అందుకు ఈ రోజు మొబైల్ యప్ పై సరైన శిక్షణ పొందాలని తెలిపారు. మరణించిన రైతు కుటుంబాలకు సకాలంలో రైతుబీమా పథకం అందాలని, అందుకు అవసరమైన డెత్ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్ తదితర ధృవీకరణ పత్రాలు అందించి రైతుబీమా మొత్తం వారి అకౌంట్లో సకాలంలో పడేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్దేశ్యాలను, లక్ష్యాలను నెరవేర్చాలని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. రైతువేదికలలో తరచూ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, శాస్త్రజులు, మేధావులతో సలహాలు, సంప్రదింపులు నిర్వహించాలని, డిమాండ్ పంటలపై సరైన అవగాహన కలిగించాలని, రైతువేదికలలో వ్యవసాయ సంబంధిత బుక్స్ ఉంచాలని, రైతు వేదికలు పచ్చదనంతో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రములో రాష్ట్ర ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్ డైరెక్టరు జి.దయానందం, డిప్యూటీ డైరెక్టరు శివకుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్య మాన్య నాయక్, స్టాటిస్టికల్ అధికారి రాజ్యం, మాస్టర్ ట్రైనీ దీప్తి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనూరాధ, టెక్నికల్ ఏఓ శ్రీనివాసులు, వ్యవసాయశాఖ ఎడి నీలిమ, వ్యవసాయ శాఖ అధికారులు, మండల ఎఎస్.ఓలు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య సౌజన్యంతో వాటర్ క్యాన్ ల పంపిణి



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 11 (మనం న్యూస్):**

మొరిపిరాల గ్రామంలో బీర్ల ఐలయ్య సౌజన్యంతో శుక్రవారం వాటర్ క్యాన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీటీసీ కట్టెకోలా హనుమంత్ గౌడ్, కందడి అనంత రెడ్డిల చేతుల మీదుగా మొరిపిరాల గ్రామంలో వాటర్ క్యాన్ ల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని సిద్దులు గౌడ్, మోదుగుకుంట సర్పంచ్ మామిడి లలిత మోహనరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపూల అంజయ్య, ఉప సర్పంచ్ మల్లెపూల జ్యోతి వెంకటేష్, దేవిరెడ్డి భారతమ్మ శంకర్ రెడ్డి, కొమిరెల్లి నర్సిరెడ్డి, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు నవీన్ రెడ్డి, హర్ష గౌడ్, శ్రీకాంత్, ప్రశాంత్ గౌడ్ అలాగే గ్రామ పెద్దలు, ప్రజలు భారీఎత్తున పాల్గొనడం జరిగింది.

## మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చెయ్యండి

### ఎమ్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ ..!




**మిర్యాలగూడ, ఆగష్టు 11 (మనం న్యూస్) :** ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో వెంటనే ప్రవేశపెట్టాలనే డిమాండ్ తో ఈ నెల చివరి వారంలో జరిగే విశ్వరూప మహాసభ ను విజయవంతం చెయ్యాలని ఎమ్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్ ఎస్ ఎఫ్ నల్గొండ జిల్లా కో కన్వీనర్ నూకపంగ మోహన్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెబుతున్న బీజేపీ ప్రభుత్వం చేతల్లో మాత్రం చిత్త శుద్ధి చూపించడం లేదన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని దీనికి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిధిగా హాజరు అవుతున్న నల్గొండ లో జరిగే విశ్వరూప మహాసభ సన్నాహాక సధస్సును జయప్రదం చెయ్యాలని ఈ నెల చివరి వారంలో చలో హైదరాబాద్ పేరుతొ జరిగే విశ్వరూప మహాసభకు మాదిగ సహోదరులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి కరుణాకర్, ఎమ్ ఎస్ ఎఫ్ నాయకులు వినోద్, ప్రసాద్, చింటూ , కావేరి, పూజ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**గుండాల, ఆగష్టు 11 (మనం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన పాలడుగు అరవింద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు శుక్రవారం రోజున అతని స్నేహితులు పదివేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

.... ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టరేటు ఆవరణలో వేదిక నిర్మాణ పనులను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, అడిషనల్ డిసిపి రవి కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఇఇ శంకరయ్య, ఇడి ఎస్.సి. కార్పోరేషన్ శ్యాంసుందర్, ఎస్.సి. అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, బిసి సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, సివిల్ సప్లయ్ డిఎం గోపీకృష్ణ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారామ్, ఇఇ పంచాయితీ రాజ్ వెంకటేశ్వర్లు. మిషన్ భగీరథ ఇఇ లక్ష్మణ్, జిల్లా, యువజన అధికారి ధనుంజయ్, కలెక్టరేటు సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**గుండాల, ఆగష్టు 11(మనం న్యూస్):** మండలంలోని అనంతారం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు శుక్రవారం రోజున టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలకు బిర్లా ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి సైనికులుగా పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం గుట్ట మండల అధ్యక్షుడు కానుగ బాలరాజ్ గుండ్లపల్లి భరత్ అనంతరం గ్రామ సర్పంచ్ డెన్నిస్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజరత్నం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాములు సోమ నరసయ్య స్వామి సంపత్ వహీద్ యాదయ్య బాలరాజు మల్లయ్య బొంగు రాములు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల కనీస వేతనం పెంచాలి




**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 11 (మనం న్యూస్):**

మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలను 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు మండల అధ్యక్షుడు బాషాబోయిన ప్రదీప్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ అదేవిధంగా ఎంపీడీవోకు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు భాష బోయిన ప్రదీప్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ మిషన్ భగీరథ కాంటాక్ట్ లో గత ఏడు సంవత్సరాల నుండి పనిచేస్తున్నప్పటికీ వేతనాలు 10,000 దాటలేదని నిత్యం పెరుగుతున్న పెట్రోల్ వంట ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలని వారన్నారు. కార్మికులు రాత్రి వేళల్లో టార్చ్ లైట్ ఎలిమెంట్ లేకుండానే పోవడం జరుగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి టార్చ్ లైట్ ఎలిమెంట్లను అందించగలరని అదేవిధంగా ఈఎస్ఐ సౌకర్యం కల్పించి వారికి గుర్తింపు కార్డుని ఇవ్వాలని అదేవిధంగా వారికి 8 గంటల పని విధానం అమలు చేయాలని, పండుగ వారంతపు సెలవు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం 20 లక్షలు చెల్లించాలని, అదేవిధంగా ప్రతి నెల కార్మికునికి 5000 రూపాయలు ఇవ్వాలని, ప్రతి కార్మికుల డ్రెస్ కోడ్ అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి పంజాల మధు గౌడ్, వేముల బిక్షం, జంగ రవి , రమేష్, నవీన్, మచ్చ గిరి పాల్గొన్నారు.

# గుంతలను పూడ్చుడాన్ని అడ్డుకుంటున్నారు



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 11 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని 16వ వార్డు శ్రీ బేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ తల్లి దేవస్థానం నందు గల రహాదారి గుంతలను బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు సహకారంతో పూడ్చుడాన్ని మున్సిపల్ అధికారులు అడ్డుకుంటున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర నాథ్ శుక్రవారం ఆరోపించారు. ఈ సందర్భంగా ఈ నెల 13న ముత్యాలమ్మ దేవాలయంలో శ్రావణమాసం బోనాల పండుగను నిర్వహించడం జరుగుతుందని, అయితే ఖమ్మం క్రాస్ రోడ్డు భారత్ పెట్రోలీయం బంక్ నుండి ముత్యలమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలలో మట్టి రోడ్డు కావడంతో గుంతలు విపరీతంగా ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, వాహనాదారులు ప్రమాదాలు జరగటంతో గాయాలపాలు అయ్యారని, ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించబోయే బోనాల వేడుకకు ఎక్కువ మొత్తంలో భక్తులు ఇక్కడికి వస్తుంటారని, వారికి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు రహదారిని మొరం మట్టితో గుంతలను పూడుస్తున్నామని పేర్కొన్నారు. అయితే ఇది నచ్చని కొందరు, మున్సిపల్ కమీషనర్, ఎఈలు తాను చేసే పనికి పర్మిషన్ లేదని పోలీసులతో అడ్డుకుంటున్నారని, భక్తులు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు గుంతలను పూడుస్తున్నానని, దీనిని కొందరు రాజకీయం చేస్తున్నారని విలేకరుల సమావేశంలో వాపోయారు. ఎన్నిసార్లు ఈ రోడ్డు గురించి అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతో తామే సొంత ఖర్చులతో వేయిస్తున్నామని పేర్కొన్నారు. ఎఈని వివరణ కొరగా రోడ్డును గుంటలు లేకుండా, భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కాని మన్మధరెడ్డి, మల్సూర్, ధనుంజయ్, పరిపూర్ణ, శివ, గణేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు కేరాఫ్ అడ్రస్ ప్రభుత్వ పాఠశాలలు: మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

..అన్నారు. జీవితాన్ని చదవడంలో క్రీడలదే ప్రముఖపాత్రఅని చిన్న చిన్న కారణాలతో ఇటివల కాలంలో పిల్లలు క్షణికావేశంలో అగత్యాలకు పాల్పడానికి కారణం తరగతి, హాస్టల్ గదికి పరిమితమవుతు క్రీడలకు దూరంగా ఉండటంతో క్రీడాస్ఫూర్తి కొరవడమే ఇలాంటి సంఘటలను దారితీస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో సెల్, టీవిలకే పరిమితమవుతుండటంతో చిన్న కారణాలతో ఒత్తిడికి గురి అవుతున్న పిల్లలను బయట పడేయటంలో క్రీడలదే ప్రధాన పాత్ర అని తెలిపారు. గెలుపోటములు ద్వారా వచ్చే అనుభవాలు జీవితంలో అటుపోట్లను తట్టుకోవడానికి ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. నియోజకవర్గంలో నిర్వహించిన క్రీడలలో సైతం వేలాదిగా ప్రజలు పాల్గోనటం, అందులో 27వేల మంది మహిళలు పాల్గోనటం తనకేంతో సంతోషాన్ని ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. 50 ఏండ్ల వయసులో సైతం మహిళలు కబడ్డీ ఆడటం ఆటలు నిర్వహిచినందుకు తనకు ధన్యవాదాలు చెప్పడం సంపూర్తినిచ్చిందన్నారు. సూర్యాపేట జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, డీఈఓ ఆశోక్, క్రీడల విభాగం అధికారి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల పంతుళ్లు తదితరులు పాల్గోన్నారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వం నమోదు



**తిరుమలగిరి ఆగస్టు 11 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో రెండో రోజుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక జడ్పీహెచ్‌ఎస్, సిపిఎస్, బిసిఎస్‌సి కాలనీ తిరుమలగిరి నందపురం తాటి పాముల అనంతారంలోని మోడల్ స్కూల్‌లో సభ్యత్వ నమోదు ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు క్రాంతి కూమార్ మాట్లాడుతూ...... మోడల్ స్కూల్ సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయని బదీలల గురించి ఇష్లిడ్ పిటిషన్ కొరెట్‌కు సబ్‌మిట్ చేశామని తెలిపారు. త్వరలో బదిలీలు జరుగుతాయని పేర్కొన్నారు. టిఎస్ యూటిఎఫ్ సంక్షేమ నిధులలో అందరు సభ్యులుగా చేరారని సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ, అలాగే పిఆర్‌సి కమిటీని నియమించి ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్‌తో కూడిన బదిలీలను చేపట్టాలని సిపిఎస్ మహాధర్నాను విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కూమార్, యూటిఎఫ్‌జిల్లా కార్యదర్శి సోమన్న, ఉపాధ్యాయులు వీరు నాయక్, జానయ్య, సోమ సుందర్, వివెల్ఎన్ చారి, మధు, లింగయ్య, రజిని, కవిత, హేమలత, రాధా పాల్గోన్నారు.

## ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 11 మనం న్యూస్:** విద్యార్థులు ఆంగ్ల భాష నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎవిఎం ప్రిన్సిపాల్ ఫాతిమా అన్నారు. శుక్రవారం పాఠశాలలో ఆంగ్ల భాష కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకునేందుకు నైస్ అనే కార్యక్రమాన్ని విశ్రాంత ఉపాధ్యాయుడు రమేష్‌తో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష విద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంగ్లీష్ భాషపై ఎలా నైపుణ్యాలను పెంచుకోవాలో తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, కేరళా ఉపాధ్యాయులు నితేష్, జస్టిన్‌లు ఇంగ్లీష్ భాషలో క్రీడలు ఆహ్లాదాన్ని కలిగించాయి.

## మహిళలకు చీరలు పంపిణి చేసిన ఎస్ ఫౌండేషన్ చైర్మన్



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 11 మనం న్యూస్:** సూర్యాపేట నియోజకవర్గ స్థాయి జగదీషన్న కప్- 2023 లో భాగంగా కోలాటంలో పాల్గోన్న మహిళలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశానుసారం, ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత శుక్రవారం పట్టణంలోని 26వ వార్డులో కౌన్సిలర్ నిమ్మల స్రవంతి, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణలతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...... 2014 కు ముందు సూర్యాపేట ఇప్పటి సూర్యాపేటకు ఎంత మార్పు ఉందో ప్రజలకు తెలుసనని, జిల్లా కేంద్రం రూపురేఖలనే మార్చిన ఘనత మంత్రికి దక్కుతుందని, ప్రతి నిత్యం ప్రజల సమస్యలు, సంక్షేమం కోసం పని చేసే వ్యక్తి మంత్రి అని, రోజులో 24 గంటలు ఉంటే దానిలో 20 గంటలు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాకు మెడికల్ కళాశాల, 21 స్మశాన వాటికలు, ప్రతి ఇంటికి కృష్ణ జలాలు, మెరుగైన వైద్య సదుపాయాలు వంటివి ప్రజలకు అందించారని, నిరంతర విద్యుత్‌ను అందించి ప్రజలకు, రైతులకు ఎంతో మేలు చేశారని తెలిపారు. అనంతరం పట్టణంలోని 09, 08, 24 వార్డులలో ఆమె పాల్గోని మహిళలకు బహుమతులను పంపిణి చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ బత్తుల లక్ష్మీజాని, బిఆర్ఎస్ నాయకులు కడారి సతీష్, లింగారెడ్డి, రాము, దుర్గయ్య, నల్లపాటి అప్పారావు, నవీన్, మధు, రమా, గోపమ్మ, రేణుక, కరుణశ్రీ తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**గుండాల, ఆగష్టు 11(మనం న్యూస్):**
మండలంలోని అనంతారం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు శుక్రవారం రోజున టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలకు బిర్లా ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి సైనికులుగా పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం గుట్ట మండల అధ్యక్షుడు కానుగ బాలరాజ్ గుండ్లపల్లి భరత్ అనంతరం గ్రామ సర్పంచ్ డెన్నిస్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాజరత్నం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాములు సోమ నరసయ్య స్వామి సంపత్ వహీద్ యాదయ్య బాలరాజు మల్లయ్య బొంగు రాములు తదితరులు పాల్గొన్నారు

## నేడు భూదాన్ పోచంపల్లికి కేటీఆర్ రాక



**భూదాన్ పోచంపల్లి, ఆగస్ట్11(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పురపాలక మరియు ఐటి జౌలీ శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలోకి నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకై మరియు చేనేత కార్మికులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నూతన నేతన్న విగ్రహం ఆవిష్కరణకు రావడం జరుగుతుంది.

## 30 సంవత్సరాలు దాటిన వారంత టెస్టులను చేయించుకోవాలి



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 11 మనం న్యూస్:** 30 సంవత్సరాల వయసు దాటిన వారంతా తప్పకుండా బిపి, షుగర్ పరీక్షలను చేయించుకోవాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డా. కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ నగర్ నందుగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... గతంలో బిపి, షుగర్ వ్యాధి ఉన్నవారు రెండు రకాల మాత్రలను వాడేవారని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రెండు డోసులను కలిపి ఒకే మాత్రగా మార్చారని, దీని వల్ల రోగి రెండు మాత్రలు మింగవల్సిన పరిస్థితి ఉండేదికాదని తెలిపారు. ప్రభుత్వ ఆసుప్రతిలో షుగర్, బిపిలకు సంబంధించిన టెస్టులను ఉచితంగా చేసి తగిన మాత్రలను ఇస్తారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది సైదులు, సాంబశివ,రమాదేవి, తదితరులు పాల్గోన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి ..!

.. పాల ధరలను పెంచి ప్రోత్సహిస్తోంది .. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ ఆగష్టు 11 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తోందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో విజయ డైరీ ఆధ్వర్యంలో మెగా లోన్ మేళా, పాల ఉత్పత్తులపై పాడి రైతులకు రాష్ట్ర డెయిరీ డెవలప్ మెంట్ కో- ఆపరేటివ్ ఫెడరేషన్ ఛైర్మన్ సోమ భరత్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ యానిమల్ హస్బెండరీ అండ్ ఫిషరీస్ విజయ డైరీ ఎండి అధార్ సిన్హా, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడారు. పాడి రైతులకు పాల ధరలను పెంచి ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టాల్లో ఉన్న విజయ డైరీని లాభాల్లోకి తెస్తోందన్నారు. ప్రభుత్వం ఇచ్చే పాడి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంస్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంపత్, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఎంపీపీ నందిని రవితేజ, జడ్పీటీసీ లలిత హాథిరామ్, వైస్ ఎంపీపీ కటికం సైదులు రెడ్డి, యూసుఫ్, దారగాని వెంకటేశ్వర్లు, సిద్దయ్య, సోము సైది రెడ్డి, బాల సత్యనారాయణ, పాచు నాయక్, కిషన్ నాయక్,ఎంపీడీఓ జానయ్య ఉన్నారు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన బీసు చందర్ గౌడ్



**ఆత్మకూర్(ఎం), ఆగష్టు 11 (మనం న్యూస్):** ఆత్మకూరు(ఎం) మండలానికి రెండు చెక్ డ్యాములు, పలు కుల సంఘాల కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ మన ఆత్మకూరు(ఎం) మండలానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి మహేందర్ రెడ్డి బిక్కేరు వాగు పరివాహక ప్రాంతాల్లో భూగర్భ జలాల అభివృద్ధి పరిచి రైతులకు మేలు జరిగేలా చూడటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా రెండు చెక్ డ్యామ్ లు మంజూరు చేయడం జరిగిందని, అంతేకాకుండా పలు గ్రామాల్లో బీసీ కమ్యూనిటి హాల్స్ నిర్మాణం కోసం సిడిపి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఆత్మకూరు గ్రామంలో బిక్కేరు వాగు పైన డ్యామ్ నిర్మాణం కోసం 4 కోట్ల 61 లక్షలు,ఉప్పలపహాడ్ గ్రామంలో బిక్కేరు వాగు పైన చెక్ డ్యామ్ నిర్మాణం కోసం 4 కోట్ల 68 లక్షలు, ఆత్మకూరు పట్టణంలో నాయి బ్రాహ్మణుల మండల కార్యాలయ నిర్మాణం కోసం 5 లక్షలు, రాఘవపురం లో యాదవ కమ్యూనిటి హాల్ కోసం ప్రహారి గోడ నిర్మాణం కోసం 2 లక్షలు, పల్లెపహాడ్ లో బీసీ కమ్యూనిటి బిల్డింగ్ కోసం 4 లక్షలు, రజక సంఘం భవనం మిగులు నిర్మాణం కోసం 3 లక్షలు, ఆత్మకూరు ప్రాథమిక హెల్త్ సెంటర్ 1 లక్ష రూపాయలు, మంజూరు చేయడం జరిగింది. ఆత్మకూరు(ఎం) మండలం లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినందుకు ఆత్మకూరు(ఎం) మండల ప్రజల తరపున, రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి,జిల్లా నాయకులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజ్, జిల్లా ఎస్సీ ఎస్టీ సబ్ కమిటీ మెంబర్ కాలే మల్లేష్, పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు తవిటి వెంకటేశ్వర్లు, మహిళ అధ్యక్షా కార్యదర్శులు సొలిపురం అరుణ, తవిటి లక్ష్మి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అజ్జిముద్దీన్, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు శ్రీహరి, సత్తయ్య, బలరాం, వెంకటయ్య రజక సంఘం నాయకులు ఎలెందర్, ఉప్పలయ్య, ప్రశాంత్, యాదయ్య పార్టీ నాయకులు అలెటి నర్సింహ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరికి 3 హాస్టల్ల నిర్వహణ ఎలా సాధ్యం ?

.. వార్డెన్లు అంటే పప్పులు, ఉప్పు ఇవ్వడానికేనా ? ..ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

..కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



**చిట్యాల, ఆగస్ట్ 11(మనం న్యూస్):** విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి సంక్షేమ హాస్టల్లో ఎంతో ఉపయోగపడతాయనుకుంటే జిల్లాలో ఒక వార్డెన్ కు మూడు హాస్టల్ నిర్వహణ ఎలా సాధ్యమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రశ్నించారు. సంక్షేమ హాస్టల్ వార్డెన్లు అంటే పప్పులు, ఉప్పులు ఇవ్వడానికేనా అని అన్నారు. నల్లగొండ జిల్లాలో 61ఎస్సి సంక్షేమ హాస్టల్స్ ఉంటే 23 మంది ఉన్నారని, 41 ఎస్టి సంక్షేమ హాస్టల్స్ ఉంటే 28 మంది ఉన్నారని, బిసి 42 హాస్టల్స్ ఉంటే 24 మంది వార్డెన్లు మాత్రమే ఉన్నారని అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులన్నీ వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజు చిట్యాల మండలంలోని ఉరుమడ్ల ఎస్సి సంక్షేమ హాస్టల్లో నిర్వహణ తీరుపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా లో సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన భోజనము అందించాలని కోరారు. సంక్షేమ హాస్టల్స్ లో తల్లిదండ్రులను వదిలేసి హాస్టల్లో ఉంటున్న విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు వార్డెన్లు తప్పక పరిశీలించాలని చదువులో మెరుగైన సూచనలు అందించాలని కోరారు. సరియగు వసతులు కల్పించాలని ఫ్యాన్లు మంచినీరు టాయిలెట్స్ సక్రమంగా ఉంచాల్నారు. విద్యార్థులకు అందవలసిన కాస్మోటిక్ చార్జీలను వెంటనే ఇవ్వాలన్నారు. ప్రభుత్వము పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు ఈ విద్యా సంవత్సరంలో అందించాలని కోరారు. విద్యార్థులు జబ్బున పడకుండా వైద్యం సక్రమంగా అందించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సర్వేలు పూర్తయిన తర్వాత కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా నగేష్, నాయకులు అయితరాజు నరసింహ, బెలిజ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టరేటు ఆవరణలో వేదిక నిర్మాణ పనులను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, అడిషనల్ డిసిపి రవి కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఇఇ శంకరయ్య, ఇడి ఎస్.సి. కార్పోరేషన్ శ్యాంసుందర్, ఎస్.సి. అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, బిసి సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, సివిల్ సప్లయ్ డిఎం గోపీకృష్ణ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారామ్, ఇఇ పంచాయితీ రాజ్ వెంకటేశ్వర్లు. మిషన్ భగీరథ ఇఇ లక్ష్మణ్, జిల్లా, యువజన అధికారి ధనుంజయ్, కలెక్టరేటు సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నోటిని అదుపులో పెట్టుకోవాలి

## లేక పోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది

**మోత్కూర్, ఆగష్టు 11(మనం న్యూస్):** గురువారం లోక్సభలో బిజెపి ప్రభుత్వం పై పెట్టిన అవిశ్వాస తీర్మానం చర్చ సందర్భంగా,లోక్ సభ లో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పైన అనుచిత, అసభ్య కరమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి బండి సంజయ్ వెంటనే తన వాక్యలను వెనక్కి తీసుకోవాలని, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు జంగ శ్రీను యాదవ్ డిమాండ్ చేశారు , ఈ సందర్భంగా జంగ శ్రీను మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్, ముఖ్యమంత్రి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలు చేశారని, కించ పరిచే విధంగా మాట్లాడి యావత్ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం దెబ్బతినే విధంగా మాట్లాడిన బండి సంజయ్ పై లోక్సభ స్పీకర్ చర్యలు తీసుకోవాలని. ఆయనను ఎంపీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో పోతే వచ్చే ఎన్నికల్లో కరీంనగర్ ప్రజల చేతుల్లో తగ్గిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# గుండెపోటుతో మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య మృతి

**వలిగొండ, ఆగష్టు 11 (మనం న్యూస్):**



మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య(72) శుక్రవారం ఉదయం గుండెపోటు తో మృతి చెందాడు. వివరాల ప్రకారం వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం గ్రామానికి నరసయ్య తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇటీవల సోమవారం దైవదర్శనాలకు వెళ్లారు. గురువారం రాత్రి తిరుపతి లో ఒక రూమును అద్దెకి తీసుకొని ఉన్నారు. శుక్రవారం ఉదయం తిరుపతి దేవస్థానంలో దర్శనం చేసుకున్న తర్వాత స్వగ్రామానికి రావాల్సి ఉంది కానీ ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో అనుకోకుండా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యలో నే మృతి చెందాడు. ఈ విషయం వలిగొండకు చేరడంతో మండల ప్రజలు విషాదంలో మునిగిపోయారు. నరసయ్య 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగాడు. అతనికి గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి తో మంచి సత్సంబంధాలు ఉండేవి. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒకరికి కూడా తుమ్మల నరసయ్య సుపరిచితుడు అంతేగాక ఆయన రాజకీయాలలో తిరుగులేని వ్యక్తిగా కొనసాగాడు. ఆరూర్ సర్పంచ్ గా నాలుగు పర్యాయాలు ఎన్నికై రికార్డ్ సృష్టించాడు. అంతేగాక ఆయన సతీమణి ఒకసారి వలిగొండ మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఆ తరువాత తుమ్మల నరసయ్య కూడా ఒకసారి ఎంపీపీగా ఎన్నికై మండలంలో సేవలందించాడు. నరసయ్య మొదటి నుండి ఎదురులేని నాయకునిగా కొనసాగాడు. నరసయ్య సొంత గ్రామం నర్సాయగూడెం అయినప్పటికీ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పట్టున్న నాయకుడు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతూ తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్లేవాడు. అంతేగాక దివంగత మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్ము పాపయలతో కూడా సన్నిహితంగా ఉండేవారు. కాగా ఇటీవల పది రోజుల క్రితం తుమ్మల నరసయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఏది ఏమైనా నరసయ్య మండలంలో తనదైన శైలిలో రాజకీయాలలో పాచికలు కలిపేవాడు. గుండెపోటుతో మరణించాడు అన్న వార్త తెలియగానే మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నరసయ్య అంత్యక్రియలు శనివారం స్వగ్రామంలో జరగనున్నాయి.

# చింతపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

## బిజెపి నాయకులు



**చింతపల్లి, ఆగస్టు 11(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించిన బిజెపి నాయకులు,గ్రామస్థులు మాట్లాడుతూ పాఠశాలలో ప్రిన్సిపాల్ గారి నిర్లక్ష్య కారణంగా క్రమశిక్షణ లేకుండా ఆదర్శ పాఠశాల విద్యార్థులు పిల్లలు ఒకరిపై ఒకరు కత్తులతో దాడి చేసుకోవడం పట్ల గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారాన్నరు. పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా అసెంబ్లీ సమయానికి గాని స్కూలుకు రాకుండా వ్యవహరిస్తూన్న తోటి ఉపాధ్యాయుల పట్ల ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఇటజ్మీటఖ్బుజూ గారు వారిని సమన్వయం చేయకుండా చింతపల్లి మోడల్ స్కూల్ బ్రెస్ట్ బట్టి పోయిందని అన్నారు వందలాదిమంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో కనీసం మూత్ర శాలలు శుభ్రంగా లేవు, శుభ్రపరచని కారణంగా అనారోగ్యానికి గురవుతు న్నారు. ఇవేవీ పట్టకుండా నాకు సంబంధం లేదు అన్నట్టుగా ఆదర్శ పాఠశాల చింతపల్లి ప్రిన్సిపాల్ గారి నిర్లక్ష్యానికి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అందరు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు ఉన్నత అధికారులు పాఠశాలను ఒకసారి విజిట్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు కార్యక్రమంలో పాల్గొన్నవారు భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్,సీనియర్ నాయకులు వేన్నం శేఖర్ ,బోడ్డు మహేష్,రాపర్తి సతీష్,ప్రదీప్ కువూర్,గజ్జె అభినవ్, కుందేళ్ళ శ్రీశైలం,కంచుకట్ల వినోద్ గ్రామస్థులు పాల్గొన్నారు

## విజయా డెయిరీ ఆధ్వర్యంలో మెగా లోన్ మేళా



**దామరచర్ల, ఆగస్టు 11(మనం న్యూస్) :** దామరచర్ల మండల కేంద్రం లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ నందు పాడి రైతులకు విజయ డెయిరీ ఆధ్వర్యంలో మెగా లోన్ మేళా, అవగాహనా సదస్సును మిర్యాలగూడ శాసన సభ్యులు శ్రీ నల్లమోతు భాస్కర్ రావుచ రాష్ట్ర డెయిరీ డెవెలప్ మెంట్ కో- ఆపరేటివ్ ఫెడరేషన్ ఛైర్మన్ శ్రీ సోమ భరత్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ యానిమల్ హస్బెండరీ అండ్ ఫిషరీస్ విజయ డైరీ ఎండి అధార్ సిన్హా, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ సంపత్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఎంపీపీ నందిని రవితేజ, జడ్పీటీసీ లలిత హాథిరామ్, వైస్ ఎంపీపీ కటికం సైదులు రెడ్డి, యూసుఫ్, దారగాని వెంకటేశ్వర్లు, సిద్దయ్య, సోము సైది రెడ్డి, బాల సత్యనారాయణ, పాచు నాయక్, కిషన్ నాయక్,ఎంపీడీఓ జానయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సిలు, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నరసయ్యకు శ్రద్ధాంజలి ఘటించిన బిఆర్ఎస్ నాయకులు



**వలిగొండ, ఆగస్టు 11(మనం న్యూస్):** మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య గుండెపోటుతో మృతి చెందడంతో వలిగొండ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నరసయ్య మరణం పార్టీకి తీరనిలోటని, ఆయన మృతి తమను ఎంతో బాధిస్తుందని పలువురు బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కుంభం వెంకట్ పాపిరెడ్డి, బత్తిని సహదేవ్, సత్యనారాయణ, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, కొమురయ్య, పాలకూర వెంకటేశం, ప్రభాకర్, కొండూరు సాయి, పల్లెర్ల రాజు, సుధాకర్ తదితరు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృత్యువాత



**వేములపల్లి ఆగస్టు 11( మనం న్యూస్ ):** ద్విచక్ర వాహనం అదుపుతప్పి వాహనం పైనుంచి కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని రావులపెంట పాలేరు మూసి వాగు వంతెన పై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన గామల్ల తిరుమలేష్ (25) మిర్యాలగూడ నుంచి తన ద్విచక్ర వాహనంపై లక్ష్మీదేవి గూడానికి బయలుదేరాడు. ఈక్రమంలో సల్కునూరు ఎక్స్ రోడ్డుకు దగ్గరలో వాహనం అదుపుతప్పి తిరుమలేష్ కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైన తిరుమలేష్ ను చికిత్స నిమిత్తం మిర్యాల గూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం.గాంధీ ఆస్పత్రికి తరలించగ చికిత్స పొందుతూ తిరుమలేష్ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి. విజయ్ కుమార్ తెలిపారు.

## ఇళ్లు లేని నిరుపేద కుటుంబానికి ప్రభుత్వమే ఇళ్లు కటించాలి



**మోత్కూరు, ఆగస్టు 11(మనం న్యూస్) :** గృహ లక్ష్మి పథకం అమలుకు అవసరమైన పత్రాల జాబితాలో నుండి రేషన్ కార్డును తొలగించాలని రేషన్ కార్డు లేనివారిని కూడా గృహ లక్ష్మి పథకానికి అర్హులుగా ప్రకటించాలని మోత్కూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపేద్ది మల్లరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే బి ఆర్ ఎస్ పార్టీ2018 ఎన్నికల మ్యానిపెస్టోలో గృహనిర్మాణాలకు 5 లక్షల రూపాయలు ఇస్తాం అని ఇప్పుడు 3 లక్షలకు తగ్గించి ఇన్నాళ్లు ప్రజలను మోసం చేసి మల్లి గృహ లక్ష్మి పథకం అర్హత పత్రాల్లో రేషన్ కార్డును చేర్చి కార్డు లేదనే నెపంతో లబ్దిదారులను తగ్గించే కుట్రలు చేస్తున్న బి.ఆర్.ఎస్ ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో నూతనంగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వమని ప్రభుత్వం ఇప్పుడు అర్హత పత్రాల్లో రేషన్ కార్డును చేర్చడం అనేది బి ఆర్ ఎస్ పార్టీ చేతకాని తనం అని ఎత్తుగడలను పేదలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో బి ఆర్ ఎస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడిస్తాం.అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అర్హత కలిగిన వారికీ వెంటనే నూతన రేషన్ కార్డులను మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 5లక్షల రూపాయలు గృహ నిర్మాణానికి మంజూరు చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పసునూరి యాదయ్య, గుండు శ్రీను,గుండు యాదగిరి పాల్గొన్నారు.

## ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో మోడీ, అమిత్ షాల దిష్టిబొమ్మ దగ్ధం



**భువనగిరి, ఆగస్టు 11 (మనం న్యూస్):** మణిపూర్ మహిళల పై క్రూరమైన దాడులను నిరసిస్తూ భువనగిరి ముస్లిం జె ఏ సి ఆధ్వర్యంలో శుక్రవారం మోడీ, అమిత్ షా దిష్టిబొమ్మను ప్రిన్స్ చౌరస్తా వద్ద దగ్ధం చేసిన అనంతరం కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ టి పి జిల్లా అధ్యక్షులు ఎం డి అథాహర్, కౌన్సిలర్ సలావుద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి మజార్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి స్టాన్లీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టైగర్ అభేదలి భాయ్, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్, సైబర్‌నేరాల పై అవగాహన సదస్సు

**హుజూర్‌నగర్,ఆగస్టు11,మనంన్యూస్:** ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వర్‌రావు, షీ టీమ్స్ ఇంఛార్జ్, సూర్యపేట డిఎస్పీ పరికే నాగభూషణం, కోదాడ డిఎస్పీ ప్రకాష్, సీఐ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీమ్స్, సైబర్‌నేరాల పట్ల అవగాహణ కలిగి ఉండాలని ఎస్ఐ హరికృష్ణ అన్నారు. పోలీసు కళాబృంధం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ, 100డైల్ గురించి, సోషల్ మీడియా,ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్ నేరాలు, భరోసా సెంటర్ గురించి, టోల్‌ఫ్రీ నెంబర్ 1930 గురించి, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాలు, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా కళాశాల విద్యార్థిని, విద్యార్థినీలకు అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట షీ టీమ్స్ ఏఎస్ఐ పాండునాయక్, షీ టీం హెడ్ కానిస్టేబుల్ జాఫర్, ఎస్ఐ లింగారెడ్డి, ఏఎస్ఐ రమేష్, సిబ్బంది నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, పోలీసు కళాబృంధం ఇంఛార్జ్ మల్లయ్య, గోపయ్య, కృష్ణ, గురులింగం, విద్యార్థులు పాల్గొన్నారు.




## తెలంగాణ ప్రభుత్వంతో ముస్లిం సమాజానికి మేలు

### మోత్కూర్ జామా మస్జీద్ సదర్ ఎం .డి .మజీద్

**మోత్కూర్, ఆగస్టు 11(మనం న్యూస్):**



సబ్బండ వర్గాలకు సమ న్యాయం కల్పిస్తూ ,సంక్షేమ ఫలాలు అందిస్తూ అభివృద్ధి లో దూసుకుపోతున్న తెలంగాణ ప్రభుత్వం గౌరవ వేతనం పొందే ఇమామ్ మౌజమ్ల సంఖ్యను పెంచడం ధ్వారా ముస్లిం సమాజానికి మరో మేలు చేసిందని మోత్కూర్ సదర్ ఎం.డీ మజీద్ అన్నారు ఇమామ్ మౌజమ్ల సంఖ్య దాదాపు 17 వెయ్యిలకు చేరిందని తద్వారా రాష్ట్రం లో చాల మస్జీద్ లకు మంచి ప్రార్ధన సౌకర్యాలు కలిగాయని తెలిపారు .ఇలాంటి ప్రభుత్వం ఎల్లకాలం ఉండాలని ఆకాంక్షించారు .

# ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని ఆందోళన

- శ్రమకు తగ్గ వేతనం లభించని పరిస్థితి
- పలు సమస్యలతో సతమతం అవుతున్న రెండవ ఏఎన్ఎంలు
- సంవత్సరాల తరబడ పని చేస్తున్న లభించని ఫలితం
- ఏఎన్ఎం లను అణచి యాలని చూస్తున్నా ప్రభుత్వం
- ఈనెల 16 నుండి సమ్మె బాట పట్టనున్న ఏఎన్ఎంలు




**నల్గొండ –ఆగస్టు 11 (మనం ప్రతినిధి ) :** వైద్య ఆరోగ్యశాఖలో అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న రెండవ ఏఎన్ఎం ల పరిస్థితి ప్రస్తుతం ఘోరంగా మారింది. ఆరోగ్య రక్షణ విషయంలో చురుగ్గా పనిచేసే ఏఎన్ఎంలు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. రోజంతా పనిచేసిన శ్రమకు తగ్గ ఫలితం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో 1500 ఏఎన్ఎంల పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఖాళీగా ఉన్న పోస్టుల్లో తమను నియమించకుండా నోటిఫికేషన్ జారీ చేయడంతో రెండో ఏఎన్ఎంలు ఆగ్రహానికి గురయ్యారు. నోటిఫికేషన్ లో వేసిన పోస్టులలో తమను నింపాలని రెండవ డిమాండ్ చేస్తున్నారు. ఈ దిశగా ఈ నెల 16వ తేదీ నుండి సమ్మె చేయడానికి రెండవ ఏఎన్ఎం లు సిద్ధమవుతున్నారు.

**సమ్మె బాట పట్టనున్న ఏఎన్ఎం లు**

వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్నా ఏ ఎన్ ఏం లు రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. గత 20 సంవత్సరాలు గా కూడా చాలి చాలని వేతనాలతో పనిచేస్తూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నల్లగొండ జిల్లాలో 2008 సంవత్సరంలో 270 మంది రెండవ ఏఎన్ఎం లను రిక్రూట్ చేసుకున్నారు. వీరంతా జిల్లాలోని 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఐదు అర్బన్ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్నారు. దాదాపుగా 15 సంవత్సరాల నుండి మొదటి ఏఎన్ఎంలతో సమానంగా రెండవ ఏఎన్ఎంలు చేసినా వారికి సరైన వేతనం లభించడం లేదు. రెండవ ఏఎన్ఎంలు కాంట్రాక్టు బేసిగ్గా చేరినప్పుడు వీరికి వేతనం 4200 ఇచ్చేవారు. 2017 సంవత్సరంలో వీరి వేతనాన్ని 25000 రూపాయలకు పెంచారు. వేతనాలు ఇవ్వడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తమపై వివక్ష చూపుతుందని ఏఎన్ఎంలు ఆరోపిస్తున్నారు. ఖాళీగా ఉన్నా ఏఎన్ఎం పోస్టులలో తమను భర్తీ చేయాల్సింది పోయి వేరే నోటిఫికేషన్ వేయడం ఏందని వారు ప్రశ్నిస్తున్నారు. ఏఎన్ఎంలు తమను ప్రభుత్వం రెగ్యులర్ చేస్తానని చెప్పి చేయకపోవడంతో వారు రోడ్డున పడే అవకాశం ఏర్పడింది.

**ఎలు డిమాండ్లపై సమ్మె చేస్తున్న ఏ ఎన్ ఎం లు**

ఏఎన్ఎంలు న్యాయమైన అనేక రోజుల నుండి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఏఎన్ఎంలు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బీమా సౌకర్యం కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని ఏఎన్ఎంలు కోరుతున్నారు. ప్రమాదవ శాత్తు ఏఎన్ఎమ్ లు మరణిస్తే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్రేషియా ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు కోరుతున్నారు.

**ఏఎన్ఎం లను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వం**

ఏఎన్ఎం లు తమ సమస్యలు పరిష్కరించాలని ఇటీవల చేపట్టిన చలో అసెంబ్లీ ముటాడి కార్యక్రమంలో ప్రభుత్వం పోలీసులు చేత వారిని అరెస్టు చేయించి లాటి చార్జి చేయించడం సరికాదని ఏఎన్ఎం లో వాపోతున్నారు. అరెస్టులకు నిరసనగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఏఎన్ఎంలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. 16 సంవత్సరాల నుండి తాము కష్టపడి పని చేస్తూ ఉన్నా కూడా ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరించడంతో ఈనెల 16 నుండి సమ్మెలోకి వెళ్లాలని ఏఎన్ఎంల సంఘం నిర్ణయించింది.

### సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : పల్లా దేవేందర్ రెడ్డి, ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి



ఏఎన్ఎం ల సంవత్సరాల ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. ఆరోగ్యశాఖలో వారు గత 16 సంవత్సరాల నుండి పనిచేస్తూ సేవలు అందిస్తున్నారు.అయినా ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించలేదు. ఇది చాలా బాధాకరమైన విషయం. పెరిగిన ధరలతో పోలిస్తే వారికి ఇచ్చే వేతనం చాలా తక్కువ అని చెప్పాలి. ఉన్న వారిని పర్మిట్ చేయకుండా కొత్త కొత్త నోటిఫికేషన్ వేయడం సరికాదు.

### ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం ఆగదు : ఎస్ పద్మ రెండో ఏఎన్ఎం



ప్రభుత్వం పట్టించుకునేంతవరకు తమ పోరాటం ఆగదు. సమస్యల పరిష్కారం కోసం వ రా న వ హా ర ం ధర్నాలు రాస్తారోకోలు చలో అసెంబ్లీ వంటి కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వంలో చలనం రాలేదు. ఏఎన్ఎంలు ఆరోగ్యశాఖలో అనేక సంవత్సరాలు నుండి కష్టపడి పనిచేస్తున్న సరైన వేతనం లభించడం లేదు.

### సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : సిహెచ్ మమత, ఏఎన్ఎం



ఏఎన్ఎం లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. మొదటి ఏఎన్ఎం లతో సమానంగా 2వ ఏఎన్ఎంలు పనిచేస్తున్న సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదు. సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు మహిళలు అని కూడా చూడకుండా అరెస్టు చేయడం సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి.

## పాఠశాలలో ఆదనపు తరగతి గదులకు శంకుస్థాపన



**గరిడేపల్లి,ఆగస్టు11,మనంన్యూస్:** మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాపించి నేటికి 75సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు తన జీవితాలను తీర్చిదిద్దిన పాఠశాలకు విద్య నిర్వహణకు పాఠశాల అభివృద్ధికి సిద్దం అయినారు. 75వసంతాల వజ్రోత్సవ కార్యక్రమానికి గుర్తుగా వివిధ కమిటీలు ఏర్పాటు చేసుకుని శుక్రవారం ఆదనపు తరగతి గదుల నిర్మాణం కోసం పాఠశాల అవరణంలో భూమిపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రోత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా గన్నా లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మారెడ్డి, కనకయ్య, సుందరి నాగయ్య, మట్టయ్య, సత్యనారాయణ, వెంకటరమణ, లక్ష్మి, రామకృష్ణ, భిక్షం, చంద్రారెడ్డి, సత్యం, వెంకటేశ్వర్లు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**హుజూర్‌నగర్,ఆగస్టు11,మనంన్యూస్:** క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని సీనియన్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు. శుక్రవారం న్యాయస్థానంలో నిర్వహిస్తున్న ఆటల పోటీల ప్రారంభించి మాట్లాడుతూ... బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం క్రీడలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. క్రీడలు స్నేహభావంతో ఆడాలే తప్ప శుతృత్వ భావాన్ని పెంచుకోవద్దన్నారు. ఆటలలో ఓడిన వారు నిరుత్సాహపడకుండా మరొకసారి గెలుపుకు బాటలు వేసుకోవాలన్నారు. తాను కూడా జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌తో కలిసి ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వహకులు కాల్వ శ్రీనివాస్, మద్దుల నాగేశ్వర్‌రావు, ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు నర్సింహరావు, న్యాయవాదులు రవికుమార్, సత్యనారాయణ, బాలకృష్ణ, సైదులు, వీరయ్య, అంజయ్య, నాగేష్‌రాథోడ్, వెంకటేష్‌నాయక్, గోపినాథ్, లతీఫ్, వెంకట్‌రెడ్డి, కోర్టు సూపరింటెండెంట్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, రంజాన్‌భాష, సురేష్, నాగార్జున, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండీ అభివృద్ధి చేసి చూపిస్తా

**కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బీర్ల ఐలయ్య**



**యాదగిరిగుట్ట, ఆగస్టు 11 (మనం న్యూస్) :** యదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి,జంగంపల్లి, రాళ్ళ జనగం,లప్ప నాయక్ తండా గ్రామల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ సౌజన్యం తో వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని ఒక్కసారి అవకాశం కల్పించాలని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే ఉన్నదని బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. రాళ్లజనగం గ్రామంలో సుమారు 20మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం రాళ్ళ జనగాం గ్రామంలో,లప్ప నాయక్ తండాలో పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.